Pranav Journal of Fine Arts
(A Peer Reviewed Quarterly Online Journal)
ISSN:2582-9513

# Annamayya rachanalalo tatvika paramaina amsalu



*Dr.V.Sireesha received her doctorate from Sri Venkateswara University in 2014. Received gold medal in M.A. Music from Sri PadmavathiMahilaVishwaVidyalaya. She has worked as guest lecturer at Sri Venkateswara Vedic University and National Sanskrit University. Presently she is working as an Academic Consultant in Shree PadmavathiMahilaVishwaVidyalaya.*

## Abstract

*TallapakaAnnamacharya (1408-1503 i.e. 15th century) who was awarded the title of 'padakavitapitamaha' and wrote Sankirtanalakshana in Sanskrit language. Hewas a great composer, wrote 32,000 sankirtanas in Telugu and Sanskrit, but only 14,000 sankirtanas are available. Among them, sringarasankirtanas, Vairagyasankirtanas, Adhyatmasankirtanas, women's sankirtanas, jajarasankirtanas, folk sankirtanas and tantu are important. And the philosophical vairagyasankirtanas are expressed in various forms of sankirtanas. The main purpose of this paper is to try to find out what kind of philosophical Sankirtanas the Annamacharyas followed from Sankarachary-s tavabodha .*

**Key words: Pallavi, sankIrtanalu, Pallavi, charanam,nityanityavastuvivekam, titiksha and vaggeyakara.**



**పరిచయము:** పద కవితా పితామహుడు మరియు సంకీర్తన లక్షణమును వ్రాసిన తాళ్లపాక అన్నమాచార్యులు (1408-1503 అనగా 15 వ శతాబ్ధం) గొప్ప వాగ్గేయకారుడు. వీరు కడప జిల్లా రాజంపేట తాలూకాలోని తాళ్లపాక గ్రామము. తల్లి లక్కమాంబ, తండ్రి నారాయణ సూరి. వీరు తెలుగుమరి యు సంస్కృత భాషలలో 32,000 సంకీర్తనలను వ్రాసారు, కానీ అందులో 14,000 సంకీర్తనలు మాత్రమే లభ్యమయినవి. వాటిలో శృంగార సంకీర్తనలు, వైరాగ్య సంకీర్తనలు , ఆధ్యాత్మ సంకీర్తనలు, స్త్రీలపాటలు, జాజ ర పాటలు, జానపదమునకు మరియు తంతు కు సంబంధించినవి ముఖ్యమైనవి.

తాత్విక పరమైన వైరాగ్య సంకీర్తనలో చాలా రకాలను విశదీకరించారు.

"సాధనా చతుష్టయ సంపన్నాధికారిణాం
మోక్ష సాధన భూతం తత్వ వివేక ప్రకారం"

పైన వ్రాయబడిన శ్లోకం శంకరాచార్యుల వారు రచించిన తత్వబోధలో చెప్పబడినది. శంకరాచార్యుల వారు అపారమైన జ్ఞానము కల్గినవారు. వీరు తత్వ వివేకాన్ని వివరంగా వివరించారు.అందులో కొన్ని అంశాలు చూసిన యెడల మొట్టమొదటగా ప్రస్తావించినది 'సాధనా చతుష్టయం' ఇది నాలుగు రకాలుగా ఉన్నది.

**నిత్యా నిత్య వస్తు వివేకము:** బ్రహ్మమొక్కటే నిత్యము, బ్రహ్మము కంటే ఇతరమైనదంతయు అనిత్యము.

**ఇహ ముత్రార్థ ఫలభోగ విరాగము:** ఈ లోకమునందు గాని, స్వర్గాది లోకమునందు కానీ భోగమును పొందాలి అనే కోరిక లేకుండడం.

**శమాధి షట్క సమృత్తి :** ఇందులో ఆరు రకాలు వివరించారు.

**శమం :** మనోనిగ్రహం

**ధమం:** కన్ను, బాహ్యేంద్రియముల నిగ్రహము

**ఉపరవము:** స్వధర్మాచరణం

**తితిక్ష:** చలి, వేడి, సుఖము, దుఃఖము మొదలైన ద్వంద్వములను సహించుటయే తితిక్ష.

**ముముక్షుత్వం:** నాకు మోక్షం కలుగుగాక అనే కోరిక

**ఆత్మ:** సచ్చిదానంద స్వరూపాముగా ఏది ఉన్నదో అది ఆత్మ. ఇది రెండు రకాలుగా ఉంటుంది అది స్థూల శరీరము, సూక్ష్మ శరీరము.

**స్థూల శరీరము:** జననము, శరీరము పెరగడం, శరీరం శుష్కించడం మరియు నశించడం అనేవి స్థూల శరీరం కింద చెప్పారు.

**సూక్ష్మ శరీరము:** పూర్వ జన్మము వల్ల ఐదు జ్ఞానేంద్రియములు, ఐదు పంచేంద్రియములు మరియు ఐదు కర్మేంద్రియముల గురించి కలది సూక్ష్మ శరీరము.

**ఉద్ధేశ్యము:** అన్నమాచార్యుల వారి తాత్విక పరమైన సంకీర్తనలు - శంకరాచార్యులు వ్రాసిన తత్వ బోధలో (కొన్ని అంశాలు) ఏ రకాన్ని అనుసరించి ఉన్నాయో తెలియజేసే ప్రయత్నమే ఈ పత్రము యొక్క ముఖ్య ఉద్దేశ్యము.

బ్రహ్మ మొక్కటే పర బ్రహ్మ మొక్కటే అను సంకీర్తన నిత్యా నిత్య వస్తు వివేకమును ఉదాహరణల ద్వారా వివరించడం విశేషం. చరణం గమనిస్తే
'కందువగు హీనాధికములిందు లేవు -అందరికి శ్రీహరే అంతరాత్మ' అలానే
'కడగి ఏనుగు మీద కాయు ఎండొకటే-పుడమీ శునకము మీద పాలయు ఎండొకటే
కడు పుణ్యులను పాప కర్ములను సరిగావ -జడియు శ్రీ వేంకటేశ్వరుని నామమొకటే'
అనగా ఏనుగు మీద కాసే ఎండ ఒకటే కుక్క మీద కూడా అదే ఎండ కాస్తుంది పుణ్యులను పాపులను సమానంగా చూసే వేంకటేశ్వర అనే పేరు మాత్రం ఒకటే అంటూ అని నిత్యనిత్య వస్తు వివేకాన్ని వివరించారు.

మరొక సంకీర్తన 'నారాయణాచ్యుతా నంత గోవింద హరి సారముగ నీకు నే శరణంటిని' లో మొదటి చరణంలో
చలువయును వేడియును నటల సంసారంబు -తొలకు సుఖమొకవేళ దుఃఖమొకవేళ
ఫలములివె ఈ రెండు పాపములు పుణ్యములు - పులుపు తీపును కలిపి భుజియించినట్లు
సంసారము అనేది చల్లని వేడివలె వుంటుందని , ఒకసారి దుఃఖముంటుంది మరొకసారి సుఖముంటుందని తితిక్ష గురించి వివరించారు. మరో చరణంలో
పగలు రాత్రుల రీతి బాహుజన్మ మరణాలు - తగుమేను పొడచూపు తను తాను తొలగు
నగియించు నొకవేళ నలగించు నొకవేళ -వొగరు కారపు విడెము ఉబ్బించినట్లు
అనగా జననము మరణము అనేవి పగలు రాత్రుల వలె వస్తూ పోతూవుంటాయి. ఒకసారి నవ్వుతూ వుంటారు మరొకసారి ఏడుస్తూ ఉంటారు అని ఆత్మకు సంబంధించిన సూక్ష్మ శరీరము గూర్చి వివరించారు.

మరొక చరణంలో
యిహము పరమును వలెనె ఎదిటి కల్లయు నిజము -విహరించు భ్రాంతియును విభ్రాంతియును
మతిని సహజ శ్రీ వేంకటేశ్వర నన్ను కరుణింప -బహు విధంబుల నన్ను పాలింపవే
ఇందులో ఎదుట జరిగేవి, కలలో వచ్చినవి అని ఇహము పరమునకు ఉదాహరణ ఇచ్చారు. ఈ

చరణము నందు నిత్యానిత్య వస్తు వివేకాన్ని గురించి వివరించారు.

మరొక సంకీర్తన 'నానాటి బ్రతుకూ నాటకము కానక కన్నది కైవల్యము' లో చరణ భాగంలో

పుట్టుటయు నిజము పోవుటయు నిజము - నట్టనడిమి పని నాటకము

యెట్ట నెదుట గలదీ ప్రపంచము - కట్ట గడపటిది కైవల్యము

పుట్టడమనేది నిజము, మరణించేది కూడా నిజము. పుట్టుక మరియు మరణం మధ్యలో గడిపిన కాలమంతా నాటకము అనేది మన ఎదుట ఈ ప్రపంచము ద్వారా కనిపిస్తూ ఉంటుంది. చివరికి మోక్షము అని ఇందులో ఆత్మకు సంబంధించిన సూక్ష్మ శరీరం గురించి వివరించారు.

మరొక సంకీర్తన యొక్క పల్లవి

నిత్యాత్ముడై యుండి నిత్యుడై వెలుగొందు - సత్యాత్ముడై యుండి సత్యమై తానుండు

ప్రత్యక్షమై యుండి బ్రహ్మమై యుండు సం-స్తుత్యుడీ తిరువెంకటాద్రి విభుడు

అన్నీ వేళల వెలుగొందు, సత్యమునకు ఆత్మ అయిన మరియు సత్యమే తానైనటువంటి కనిపించేటటువంటి వాడు తానే బ్రహ్మమై యుండేవాడు ఈ వేంకటేశ్వరుడు అని నిత్యానిత్య వస్తు వివేకాన్ని గురించి వివరించారు. అలానే చరణమును గమనిస్తే

ఏ దేవు దేహమున నిన్నియును జన్మించె - ఏ దేవు దేహమున నిన్నియును నణగె మరి

ఏ దేవు విగ్రహం బీ సకల మింతయును - ఏదేవు నేత్రంబు లినచంద్రులు

ఏదేవుడీ జీవులన్నింటిలో నుండు - నేదేవు చైతన్య మిన్నిటి నాధార

ఏదేవు డవ్యక్తు డే దేవుడ ద్వంద్వుదు - డా దేవుడీ వెంకటాద్రి విభుడు

అనంత జీవరాసులు దేవుడి లోనే ఉన్నవని బ్రహ్మాండమే తానై ఉన్నాడని తెలిపే తత్వమే నిత్యా నిత్య వస్తు వివేకము.

మరొక సంకీర్తన నిజమో కల్లో నిమిషములోననే - భజించు వారాల భాగ్యము కొలదీ అనేది పల్లవి, చరణ భాగాన్ని పరిశీలిస్తే

ఒకడు కనుదెరచి వున్నది జగమను -ఒకడు కన్ను మూసొగి లేదనుచు

ఈ ప్రపంచంలో ఒకడు జన్మించును మరొకడు మరణించును అనే తత్వాన్ని తెలియజేస్తుంది. ఇది ఆత్మకు జెందిన సూక్ష్మ శరీరం గురించి తెలియజేస్తుంది.

మరో సంకీర్తన పల్లవి ఇదియే వేదాంత మిందుకంటే లేదు - ఇదియే శ్రీ వేంకటేశుని మతము, ఇందులో చరణాన్ని పరిశీలించిన

చిత్తమే పాపము చిత్తమే పుణ్యము - చిత్తమే మోక్ష సిద్ధియును

చిత్తము వలెనే శ్రీహరి నిలుచును - చిత్త శాంతి లేక చేరదు పరము

అని చిత్తమే పాపము-పుణ్యము, మోక్షసిద్ధియు, మనశ్శాంతి లేకపోతే పరము చేరదు అని ఉదాహరణలతో వివరించారు. ఇది శమాధి షట్క సంపత్తి లో సమాధానం గురించి చెప్పబడుతున్నది.

మరో సంకీర్తన యొక్క పల్లవి 'ఎవ్వరి వాడో ఈ దేహి-యివ్వల నవ్వల ఈ దేహి' సంకీర్తన యొక్క చరణాన్ని పరిశీలిస్తే

పంచేంద్రియముల పాలాయ జన్మము- యించుక ఎరుగడు ఈ దేహి

అంచల శ్రీ వెంకటాద్రీశ నీ కృప - వంచగ గెలిచెను వడి నీ దేహి

అనగా పంచ ఇంద్రియాలతో కూడినది ప్రాణి జన్మ అని కొంచము కూడా గ్రహించడు జీవుడు అంటూ సూక్ష్మ శరీరము గురించి వివరించాడు.

మరో సంకీర్తన ఎవ్వరెవ్వరివాడో యీజీవుడు చూడ-

నెవ్వరికి నేమౌనో యీజీవుడు  చరణాలను గమనిస్తే

ఎందరికి గొడుకుగా డీజీవుడు వెనుక  - కెందరికి దోబుట్ట డీజీవుడు

యెందరిని భ్రమయించ డీజీవుడు దుఃఖ- మెందరికి గావింప డీజీవుడు

అనగా ఎందరికి కొడుకుగా పుడతాడో ఎంతమందికి అన్న లేక తమ్ముడిగా పుడతాడో, ఎంతమందికి భ్రమ కలిగిస్తాడో ఎంతమందికి దుఃఖాన్ని కలిగిస్తాడో అంటూ సూక్ష్మ శరీరము గురించి వివరించారు.
ఎక్కడెక్కడ దిరుగ డీజీవుడు వెనుకకెక్కడో తనజన్మ మీజీవుడు

యెక్కడి చుట్టము దనకు నీజీవుడు యెప్ప-డెక్కడికి నేగునో యీజీవుడు

ఈ జీవుడు ఎక్కడెక్కడ తిరిగి ఉంటాడో ఎక్కడ తనజన్మ ఉంటుందో ఎవరు చుట్టాలు అవుతారో ఎప్పుడు ఎక్కడికి వెళతాడో అంటూ స్థూల శరీరాన్ని ఉదాహరణలతో వివరించారు.

**ముగింపు:** అన్నమాచార్యుల వారు తాత్విక కీర్తనలు చాలానే వ్రాసారు కానీ, ఇందులో కొన్ని కీర్తనలు మటుకే ఈ పత్రంలో ఇవ్వడం జరిగింది. తత్వ శాస్త్రాన్ని అర్థం చేసుకోవడమే చాలా కష్టంగా ఉంటుంది. అటువంటిది వీరు తత్వాన్ని సులభ శైలిలో ఉదాహరణలతో ప్రజలందరికి అర్థమయ్యే విధంగా సంకీర్తనలరూపంలో వివరించడం విశేషం. పైన తెలిపిన సంకీర్తనలను బట్టి వీరికి తత్వ శాస్త్రం పై బాగానే అవగాహన ఉన్నట్లు ఋజువవుతుంది.

**సూచిక పుస్తకాలు:**

1. శ్రీపాద పినాకాపాణి గారి సంగీతసౌరభం-అన్నీ ఒకశ్రీబఎవం
2. అన్నమాచర్య సంకీర్తనలు తిరుమల తిరుపతి దేవస్థానం
3. విక్కీసోర్స్ నుంచి అన్నమాచార్య సంకీర్తనల సాహిత్యం
4. annamayarya.blogspot.com
5. https:/youtube/s4EhskG2jvs